ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

• కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్రంలో ప్రజారోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, పేదలు వైద్యం కోసం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడకూడదని 'ఫ్యామిలీ డాక్టర్' విధానానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చలంచర్లలో గురువారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ సేవల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి మొబైల్ మెడికల్ యూనిట్‌ను (104 వాహనం) ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఫ్యామిలీ డాక్టర్‌తో బీపీ పరీక్షలు చేయించుకుని లాంఛనంగా సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణులకు వైద్యసేవలను మరింత చేరువచేసే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ విధానానికి సీఎం రూపకల్పన చేశారని తెలిపారు. దేశంలోని ఏ ముఖ్యమంత్రి కూడా ఇలాంటి ఆలోచన చేయలేదన్నారు. ఒక్క మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే పేదల వైద్యం కోసం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ విధానం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం ఆలోచన చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు ప్రజలు ఆశీస్సులు అందించాలని కోరారు. ఎంపీపీ కొండమ్మ, ఎంపీడీఓ సుబ్బారావు, వైద్యసిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అల్లూరు: ఇందుపూరు పంచాయతీలో ఫ్యామిలీ డాక్టర్ సేవల్లో భాగంగా 104 వాహనాన్ని ఎంపీపీ శశిరేఖ ప్రారంభించారు. ఫ్యామిలీ డాక్టర్ సేవల లక్ష్యాన్ని వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇస్కపల్లి పీహెచ్‌సీ డాక్టర్ నవీన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సురేంద్ర, సర్పంచ్ షేక్ షాహినబేగం, నాయకులు మల్లి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు మండలం కోవూరుపల్లి పీహెచ్‌సీ పరిధిలోని అరవపాళెం సబ్‌సెంటర్‌లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దిబోయిన వీరరఘు, సర్పంచ్ పందిపాటి అనిత, ఉపసర్పంచ్ జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని బట్టేపాడులో ఫ్యామిలీ డాక్టర్ సేవలను ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. మహిమలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి పీ అనూష ఫ్యామిలీ డాక్టర్ సేవల లక్ష్యాన్ని వివరించారు. సర్పంచ్ చెరుకూరి చిన్న చెంచయ్య, సొసైటీ అధ్యక్షుడు వాసిపల్లి లక్ష్మిరెడ్డి, హెల్త్‌సూపర్ వైజర్లు రషీద్, రమణమ్మ, జిలానీబాషా, ఎంపీహెచ్‌ఈఓ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల: మండలంలోని పెళ్లేరు కమ్యూనిటీ హాల్‌లో ఫ్యామిలీ డాక్టర్ సేవలను అందించారు. డాక్టర్ ఎస్‌కే మస్తాన్ బీపీ, షుగర్ రోగులను పరీక్షించి మందులు అందజేశారు. మధ్యాహ్నం ఇంటింటికి వెళ్లి గర్భిణులు, బాలింతలు, మంచంలో ఉంటున్న రోగులను పరీక్షించారు. సీహెచ్‌ఓ చంద్రయ్య, ఏఎన్ఎం అనిత, ఎం రేవతి, చిన్నయ్య, పరంధామయ్య పాల్గొన్నారు.

సంగం: మండలంలోని కొరిమెర్లలో డాక్టర్ ప్రతిమ వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రారంభించారు. 104 వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కంటాబత్తిన రఘునాథరెడి, ప్రసాద్, కరిముల్లా, మల్లికార్జున, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మర్రిపాడు: బూదవాడ హెల్త్‌వెల్‌నెస్ సెంటర్‌లో ఫ్యామిలీ డాక్టర్ సేవలను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి ప్రారంభించారు. అనంతరం వైద్యాధికారి వంశీకృష్ణ సుమన్ పూజలు నిర్వహించి 104 వాహనాన్ని ప్రారంభించారు. జేసీఎస్ కో ఆర్డినేటర్ సిద్దంరెడ్డి మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు హరిబాబు, నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చెన్ను శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, వైద్యసిబ్బంది కొండారెడ్డి, సైదా, ఖాజామొహిద్దీన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

సోమశిల: బొమ్మవరం హెల్త్ సబ్‌సెంటర్‌లో ఫ్యామిలీ డాక్టర్ సేవలను గురువారం ప్రారంభించారు. అనంతసాగరం పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనాథ్‌రెడ్డి రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సర్పంచ్ కే లక్ష్మీదేవి, ఎంపీటీసీ ఏ కొండారెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వైద్యసిబ్బంది చిన్నయ్య, టీవీఆర్వీ ప్రసాద్ పాల్గొన్నారు.

అనుమసముద్రంపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ విధానం గ్రామీణ ప్రాంత ప్రజలకు వరమని ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి పేర్కొన్నారు.ఏఎస్‌పేట పీహెచ్‌సీలో ఫ్యామిలీ డాక్టర్ సంచార వైద్యశాలను ఎంపీపీ జెండాఊపి ప్రారంభించారు. ఎంపీడీఓ భాస్కర్, వైద్యులు సురేష్‌బాబు, మంజుల, వైద్యసిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కలిగిరి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలను ఎంపీపీ మెట్టుకూరు శిరీష ప్రారంభించారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఫ్యామిలీ డాక్టర్ సేవల లక్ష్యాన్ని వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైద్యాధికారులు గీతారెడ్డి, సునీల్, వైఎస్సార్‌సీపీ నాయకులు సతీష్, వెంకీ, సుబ్బనాయుడు, మల్లికార్జున్‌రెడ్డి, అంకిరెడ్డి, చిన్నమాలకొండారెడ్డి, కళ్యాణ్, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: పెద్దిరెడ్డిపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలను ఎంపీటీసీ బొల్లా ఆదిలక్ష్మమ్మ ప్రారంభించారు. వైద్యాధికారిణి ఆయేషా మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రతినెలా ప్రతిగ్రామంలో వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ రాజేంద్ర, సీహెచ్‌ఓ రాజశేఖరరాజు, ఏఎన్ఎం ఉష, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


కావలి: మొబైల్ మెడికల్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి


కలిగిరి పీహెచ్‌సీలో..


ఆత్మకూరురూరల్: బట్టేపాడులో..


అల్లూరు మండలం ఇందుపూరులో..


సంగం మండలం కొరిమెర్లలో..


సోమశిల: బొమ్మవరంలో..


మర్రిపాడులో..


బిట్రగుంట: అరవపాళెం సబ్‌సెంటర్‌లో..


ఏఎస్‌పేటలో..


వరికుంటపాడు: పెద్దిరెడ్డిపల్లెలో..

క్లుప్తంగా

బెంచీల వితరణ

దుత్తలూరు: కొత్తపేట ప్రాథమికోన్నత పాఠశాలకు ఆశాజ్యోతి ఫౌండేషన్ రూ.30 వేల విలువైన బెంచీలను గురువారం వితరణ చేసింది. ఫౌండేషన్ వలంటీర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా పార్వేట ఉత్సవం

చేజర్ల: ఆదూరుపల్లిలోని కోదండరామస్వామి ఆలయంలో జరుగుతున్న నవమి ఉత్సవాల్లో భాగంగా పార్వేట ఉత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. అనంతరం వసంతోత్సవం నిర్వహించారు.

సీసీరోడ్డు పనుల ప్రారంభం

ఆత్మకూరురూరల్: నల్లపరెడ్డిపల్లిలో సీసీరోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. సర్పంచ్ దొడ్ల శ్రీదేవి, మాజీ సర్పంచ్ వెంకురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏడెం పెంచలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి స్థలం కేటాయించాలని వినతి

కావలి రూరల్: ఎల్డర్స్ క్లబ్‌కు అనుబంధంగా వృద్ధాశ్రమం నిర్మాణానికి స్థలాన్ని మంజూరు చేయాలని ఆ క్లబ్ సభ్యులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ శీనానాయక్‌కు గురువారం వినతిపత్రాలు అందజేశారు. క్లబ్ గౌరవాధ్యక్షుడు దుగ్గిశెట్టి బాలయ్య, ఉపాధ్యక్షులు కే గోపీకృష్ణ, సీ శారద, కార్యదర్శులు పార్వతీశంకర్, విద్యావతి, జీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి



వింజమూరు(ఉదయగిరి): ఉదయగిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి 2024 ఎన్నికల్లో తిరిగి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల సుబ్బారెడ్డి కోరారు. గురువారం ఆయన వింజమూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లాల కొండారెడ్డి, మద్దూరి చిన్నికృష్ణను కలిశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. మాజీ వైస్‌ఎంపీపీ బీ శ్రీనివాసులు దాసరపల్లి ఎంపీటీసీ సుభానీ, మాజీ ఎంపీటీసీ హరి, నాయకులు సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ఆత్మకూరురూరల్: మండల తహసీల్దార్ కార్యాలయంలో శ్రీవారి ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రెవెన్యూ ఉద్యోగులకు డాక్టర్ పయ్యావుల కృష్ణప్రసాద్ షుగర్, పక్షవాతం, బీపీ, తదితర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

దుత్తలూరు: దుత్తలూరు బిట్-1 సచివాలయ పరిధిలోని ఆర్‌బీకేలో శనగల కొనుగోలు కేంద్రాన్ని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు గురువారం ప్రారంభించారు. మార్కెటింగ్ డీఎం పవన్‌కుమార్ మాట్లాడుతూ శనగలు కొనుగోలు విధానం, మద్దతు ధర, నాణ్యతపై అవగాహన కల్పించారు. కమ్మవారిపాళెం సొసైటీ అధ్యక్షుడు చేజర్ల చలమారెడ్డి, ఎన్‌డీసీసీ మేనేజర్ వెంకటస్వామి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వాసిపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ ఖిల్జీసలీం, ఏఓ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌కు పాల్పడితే చర్యలు

అనుమసముద్రంపేట: తెల్లరాయి అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని ఆత్మకూరు ఆర్డీఓ ఎస్ కరుణకుమారి హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు చౌటభీమవరం కొండపై అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు చేపట్టిన ప్రాంతాన్ని గురువారం ఆర్డీఓ పరిశీలించారు. కొండపై అక్రమంగా తవ్వకాలు చేపట్టి తెల్లరాయి తరలిస్తుంటే ఏమి చేస్తున్నారని మండల రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమంగా తవ్వకాలు చేపడుతుంటే గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొస్తే అడ్డుకుంటామని తెలిపారు. ఆమె వెంట తహసీల్దార్ సుభద్ర, వీఆర్వో అరుణ, స్థానికులు ఉన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

చేజర్ల: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బీజేపీ జెండాను గురువారం ఆవిష్కరించారు. రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు కుంకు బాలయ్యనాయుడు, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు బత్తల కృష్ణయ్య,బీజేపీ మండలాధ్యక్షుడు వెంకటరామానాయుడు, గుండాల విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు

ఇఫ్తార్ విందు

ఆత్మకూరు: పట్టణంలోని తూర్పువీధి మసీదులో ముస్లింలకు శ్రీసాంబశివా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కంచి పరమేశ్వరిరెడ్డి గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలకు చెందిన వారు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

కావలి : రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని పేదల అభివృద్ధికి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రుద్రకోటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తుండడంతో ప్రజలు ఆనందోత్సాహాలతో గడప గడపకు కార్యక్రమంలో నీరాజనాలు పలుకుతున్నారన్నారు. రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలు పూర్తయితే కావలి ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా పల్లెల్లోని సమస్యలను గుర్తించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు.

ప్రజల కోసమే 'జగనన్నే మా భవిష్యత్తు'

ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన పట్టణంలోని తన నివాసంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శుక్రవారం తన నివాసం నుంచి జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. సచివాలయాల పరిధిలో పార్టీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటారని తెలిపారు. పార్టీ నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, నాయుడు రామ్‌ప్రసాద్, దండా కృష్ణారెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, పెనుమల్లి అశోక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మెల్సీ

పట్టణంలోని నివాసంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీను వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు.


సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

చేజర్ల: మాముడూరు సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి శుక్రవారం నుంచి మూడ్రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు మాముడూరులో గడపగడపకు మన ప్రభుత్వం, 4.30 గంటలకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలను ప్రారంభిస్తారని చెప్పారు. సాయంత్రం 5.30 గంటలకు ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొంటారని తెలిపారు.

'జగనన్నే మా భవిష్యత్'ను జయప్రదం చేయాలి

ఆత్మకూరు: పట్టణంలో శుక్రవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో 'జగనన్నే మా భవిష్యత్' పోస్టర్లను గురువారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు. అనంతరం కిట్లు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అల్లూరు: మండలంలో శుక్రవారం నుంచి నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వారు అల్లూరులో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో సమావేశమయ్యారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు. నాయకులు నీలం సాయికుమార్, ఉస్మాన్‌షరీఫ్, దైవాదీనం, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, నిమ్మల భాస్కర్, తాండ్ర మల్లి, చెంతాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

వైభవంగా ధ్వజారోహణం



సంగం: స్థానిక కామాక్షితాయి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పదిహేను రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ శాస్త్రోక్తంగా ధ్వజారోహణం చేశారు. భక్తులకు కొడిముద్దలను అందజేశారు. రాత్రి శేష వాహనోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు.

నేత్రపర్వంగా సీతారాముల కల్యాణం



ఆత్మకూరురూరల్:చెర్లోయడవల్లిలోని కోదండరామస్వామి ఆలయంలో నవమి ఉత్సవాల్లో భాగంగా గురువారం వేకువన గరుడ సేవ, రాత్రి సీతారాముల కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. గరుడ సేవకు అంబటి రాధాకృష్ణారెడ్డి, కల్యాణానికి కేతా విజయ భాస్కర్‌రెడ్డి, కేతా వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

గజ వాహనంపై చెన్నకేశవస్వామి

వింజమూరు(ఉదయగిరి): వింజమూరులోని శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి చెన్నకేశవస్వామి గజవాహనంపై కల్యాణ చెన్నకేశవుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవదేవేరుల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి గజ వాహనంపై కొలువుదీర్చి పాతబస్టాండ్ సెంటర్‌లోని నాలుగు కాళ్ల మండపం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఉభయకర్తలుగా యర్రబల్లిపాళెం వారు వ్యవహరించారు. శుక్రవారం వేకువన కల్యాణోత్సవం, అనంతరం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త గణపం వెంకటరమణారెడ్డి తెలిపారు.

కమనీయం..వేణుగోపాలుడి కల్యాణం



ఆత్మకూరురూరల్: మహిమలూరులోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా నాయుడుపేటకు చెందిన ముప్పాళ్ల శ్రీనివాస్, పద్మావతి దంపతులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ పల్లవోలు నారసింహారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు చింతలపల్లి కవితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా కల్యాణం



జలదంకి: బ్రాహ్మణక్రాకలోని రుక్మిణీసత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం విశేషాభిషేకాలు, పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవం, వసంతోత్సవం, గజ వాహనోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ తుమ్మల శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

ఆర్థిక సాయం

ఉదయగిరి: కొండాపురం మండలం తూర్పుయర్రబల్లికి చెందిన ఇంగుటూరి మోహన్‌రావుకు ఉదయగిరికి చెందిన చేజర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత చేజర్ల సుబ్బారెడ్డి గురువారం రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మోహన్‌రావు తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలి

సీతారామపురం: వేసవి దృష్ట్యా ఉపాధి కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. మండల ఉపాధి కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. కూలీలు ఉదయం ఆరు గంటలకు పనులకు వచ్చి త్వరితగతిన పూర్తిచేసుకునేలా చూడాలన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
అల్లూరునగర పంచాయతీ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు, సహచర డాక్టర్లకు, జిల్లా వైద్యాధికారులకు
ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
షుగర్ మరియు బి.పి, జ్వరం, కిడ్నీ మరియు కొలెస్ట్రాల్ & థైరాయిడ్ మరియు లివర్ సంబంధిత పరీక్షలు చేయబడును.
రాకేష్ హాస్పిటల్
అన్నదాత సీడ్స్ ప్రక్కన, బి.సి.కాలనీ, అల్లూరు. 7093660444, 9951700799
MBBS., F'Ship in Diabetes
B.P.T., M.P.T.,

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా వైద్యాధికారులకు, దగదర్తి మండల ప్రజలకు, సహచర డాక్టర్లకు, మిత్రులకు
ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు..
డా॥ తలారి అలేఖ్య
సివిల్ అసిస్టెంట్ సర్జన్ మరియు స్టాఫ్ P.H.C. దగదర్తి మండలం

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా వైద్యాధికారులకు, కావలి ప్రజలకు, సహచ డాక్టర్లకు
ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
ఆరోగ్యమే మహా భాగ్యం
ఊపిరితిత్తుల స్పెషలిస్టు
గాయత్రి చెస్ట్ క్లినిక్
క్రిస్టియన్ పేట 2వ లైను, కావలి. 08626 - 241336

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
నియమిత ఆహారం, ప్రశాంతమైన మనసు, సమయానికి తగు నిద్ర మనిషికి చాలా ముఖ్యం.
సంపదలు ఎన్ని ఉన్నా... ఆరోగ్యం లేకపోతే నిండు సున్నా...
ఆరోగ్యం లేని మనిషి జీవితంలో ఏది సాధించలేడు.
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం శుభాకాంక్షలతో...
MBBS, D.C.H, FAGE
Ex DM & HO, Nellore (Dt)
CEO
వింజమూరు

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
అభిరామ్ హాస్పిటల్
(సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్)
RTC డిపో ఎదురు - ఆత్మకూరు
ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, సహచర డాక్టర్లకు, హాస్పిటల్ సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
ఆరోగ్యమే మహా భాగ్యము
Dr. దీప్తి - Dr. K.V.శ్రావణ్‌కుమార్‌రెడ్డి

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
డా॥ రామస్వామి హాస్పిటల్స్
(సూపర్ స్పెషాలిటీ)
విశ్వోదయం వీధి, కావలి
జిల్లా వైద్యాధికారులకు, కావలి ప్రజలకు, సహచర డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
ఆరోగ్యమే మహాభాగ్యం
మేనేజింగ్ డైరెక్టర్
ఫుల్‌టైమ్ స్పెషలిస్ట్ డాక్టర్లు
ఆర్థోపెడిక్ సర్జన్, జనరల్ సర్జన్, జనరల్ ఫిజీషియన్, యూరాలజిస్ట్, న్యూరాలజిస్ట్, గైనకాలజిస్ట్
డా॥ M. రామస్వామి
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి.
9912757854, 9951082525